**M - 21**

# సంగ్రహణాత్మక మదింపు - 1 - అక్టోబరు 2019
## ప్రథమ భాష - తెలుగు - పేపర్ II
### పార్టు - ఎ & బి

**తరగతి : 9)** **(గరిష్ఠ మార్కులు: 40)** **(సమయం: 2.45 ని॥**

**మార్కులు: 30)** **పార్టు-ఎ** **(సమయం: 2.15 ని॥**

*విద్యార్థులకు సూచనలు:*

*1. మొదటి 15 ని॥లు ప్రశ్నాపత్రం చదివి, అర్థం చేసుకొని, మిగతా గం॥ 2.30ని॥లు సమాధానాలు రాయండి.*

*2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు జవాబు పత్రంలోనే రాయండి.*

*3. పార్ట్ 'బి'లో సమాధానాలు రాసి, పార్ట్ 'ఎ' సమాధాన పత్రమునకు జతచేయాలి.*

* * *

*I. అవగాహన - ప్రతిస్పందన: (20 మార్కులు)*

***అ) కింది పరిచిత గద్యాన్ని చదివి, అవగాహన చేసుకొని, ఇచ్చిన ఖాళీలు పూరించండి.*** 5×1=5

'మా ఇంట్లో ఒక బీరువా ఉంది. దాంట్లో ఒక అరలో కాగితాలు, బట్టలు, నా వస్తువులు అనడగ్గవి ఉంటాయి. మా ఇంటికి రోజూవచ్చే వారెవరికైన తెలుసు. రామశాస్త్రికి చెప్తే పంపిస్తాడు! ఈ మాటలను బట్టి కాళోజీ వ్యక్తిగత ఆస్తి లేని నిరాడంబరుడు అనేది తెలుస్తుంది. నిజానికి కాళోజీ సొంత ఆస్తి రద్దు కావాలనే కమ్యూనిస్టు కాదు. ఎక్కడికి వెళ్ళినా, ఎక్కడికి వచ్చినా, ఎక్కడ తిరిగినా, ఈ పూట ఇక్కడ తింటే రాత్రికెక్కడనో, ఈ రాత్రి ఇక్కడుంటే రేపెక్కడనో ఆయనకే తెలియదు. ఆచరణకు, ఆదర్శానికి ఏ మాత్రం తేడా లేని జీవితం ఆయనిది.

కాళోజీ నిరంతర ఉద్యమజీవి. తన కాలంలో జరిగిన అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. ప్రతి విషయాన్ని ప్రశ్నించాడు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నాడు. రజాకార్లనెదిరించి జైలు జీవితం గడిపాడు. నిజాం రాజును ఎదిరించాడు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కూడా పోరు చేశాడు. తనకోసం కాకుండా, ఇతరుల బాగుకోసం పోరాడే తత్వం. సామాజిక స్పృహ కాళోజీలో ఉన్నాయి.

***ఖాళీలు:***

1. కాళోజీ వ్యక్తిగత ...................... నిరాడంబరుడు.
2. ఈ పూట ఇక్కడ తింటే ......................
3. ......................ఏ మాత్రం తేడా లేని జీవితం కాళోజీది.
4. ......................ఎదురించి జైలు జీవితం గడిపాడు.
5. కాళోజీది ఇతరుల బాగుకోసం ......................

*[Turn O*

ఆ) కింది అపరిచిత గద్యం చదివి, ఐదు ప్రశ్నలు సిద్ధపరచండి. 5×1=5

చంద్రహాసుడు కేరళ దేశరాజు యొక్క కుమారుడు. పసివాడుగా ఉన్నప్పుడే తండ్రి శత్రురాజులచే చంపబడ్డాడు. తల్లి సతీసహగమనం చేయగా, అనాథ అయిన చంద్రహాసుడు కుంతల దేశం చేరుతాడు. రాజభవనం దగ్గర వీధుల్లో తిరుగుతున్న పిల్లవాణ్ణి చూసిన బ్రాహ్మణులు ఎవడీ పిల్లవాడు రాజు అయ్యే యోగం ఉందని' మాట్లాడుకోవడం కుంతల రాజు యొక్క మంత్రి దుష్టబుద్ధి విని; తన కుమారుడినే దేశానికి రాజును చేయాలని రాజుకు బాలుడు కనిపించకుండా భటులను పిలిచి, ఈ బాలున్ని తీసుకుపోయి అడవిలో చంపి ఆనవాలు తెమ్మని ఆజ్ఞాపించాడు. భటులు ఆ బాలున్ని అడవికి తీసుకెళ్ళి చంపడానికి మనసు రాక బాలుని కాలికున్న ఆరవ చిటికెన వేలు తెగగొట్టి తీసుకొని, బాలున్ని అక్కడే వదిలి, దుష్టబుద్ధికి బాలున్ని చంపినామని ఆనవాలు చూపారు.

ప్రశ్నలు:

6.

7.

8.

9.

10.

ఇ) క్రింది పద్యాల్లో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి. 1×5=5

11. ఆ పురమేలు మేలుభళి! యంచు ప్రజల్ జయవెట్టుచుండ నా
జ్ఞా పరిపాలన వ్రతుడు, శాంతి దయాభరణుండు సత్యభా
షా పరతత్వకోవిదుడు, సాధు జనాదరణుండు దాన వి
ద్యా పరతంత్ర మానసుడు ధర్మ తనూజుడు దగ్రతేజుడై.

(లేదా)

గరమున్ మ్రింగి హరించితిన్ సుజన దుఃఖమ్మంచునీ యాత్మలో
మురియంబోకు మనుష్యదిర్విషమును న్మూలింపు మా ముందు యీ
నరులందును విషమ్ము సూది నిడనైనస్యంధి లేదో ప్రభూ
హర శ్రీవేములవాడ రాజఫణిహారా! రాజరాజేశ్వరా!

https://www.telanganaboard.com

5×1=5

ఈ) క్రింది పద్యాన్ని చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

కమలములు నీటబాసిన క
మలాప్తుని రశ్మిసోకి కమలిన భంగిన్
దమ దమ నెలవులు దప్పిన
దమ మిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ!

ప్రశ్నలు:

12. కమలాప్తుడంటే ఎవరు ?

13. 'వాడిపోవడం' అనే అర్థం వచ్చే పదం ఏది ?

14. స్థానాలు అనే అర్థం వచ్చే పదం ఏ పాదంలో ఉంది ?

15. మిత్రులు శత్రువులుగా ఎప్పుడు మారుతారు ?

16. ఈ పద్యం ఏ శతకం లోనిది ?

II. వ్యక్తీకరణ-సృజనాత్మకత: (10 మార్కులు)

2×5=10

క్రింది ప్రశ్నలలో ఏవేని రెండింటికి సమాధానాలు రాయండి.

17. రోజు రోజుకు వలసలు పెరుగుతున్నాయి కదా! వలసల వల్ల కలిగే కష్టాలను 'ఏకపాత్రాభినయం'గా రాయండి.

18. మీ ప్రాంతంలో నివశించే రచయితకు 'రాష్ట్ర సాహిత్య అకాడమీ' పురస్కారం లభించింది. ఆయన గురించి తెలుసుకోవడానికి ముఖాముఖికై ప్రశ్నావళి సిద్ధం చేయండి.

19. నీకు నచ్చిన నాయకున్ని అభినందిస్తూ, కవిత లేదా గేయం రాయండి.

https://www.telanganaboard.com